మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## దేశానికే ఆదర్శం... తెలంగాణ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

**సంగారెడ్డి, నవంబర్ 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రాపురం లోని లక్ష్మీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్లతో తోపాటు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన 51 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ ద్వారా మంజూరైన 51 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హులైన వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఏ రాష్ట్రం తెలంగాణకు సాటి రాదన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితాసోమిరెడ్డి, కార్పొరేటర్లు సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### -ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ.55వేల చెక్కును ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, నవాజ్, నర్సింగరావు, ఆంజనేయులు, పాల ఎల్లం, పెద్దబోయిని కనకయ్య, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కామారం చెరువు కట్టవద్ద ఉన్న సప్తమాతృక శిలాఫలకం

## కామారంలో రాష్ట్ర కూటుల కాలానికి చెందిన విగ్రహాలు

**మెదక్, నవంబరు 8, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం కామారం చెరువు కట్టపై ఉన్న సప్తమాతృక శిలాఫలకం, మహిషాసురమర్ధిని విగ్రహాలు రాష్ట్ర కూటుల కాలానికి చెందినవి అని కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు కోలిపాక శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విగ్రహాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శిలాఫలకంపై మాతృకలతోపాటు, గణపతి, సప్తమాతృకల భుక్తుడు రాజు ఉన్నాడని అన్నారు. చాళుక్యుల కాలం నుండి సప్తమాతృకల ఆరాధన ఉండేదని తెలిపారు. విగ్రవాలు ఉన్న చోటు పరిశీలించగా కోద్ది దూరంలో చెరువు కట్టకు అనుకోని గుడి పునాది ఉన్నదని, సూర్యభగవానుడు, విష్ణుమూర్తి విగ్రహాలు ఉన్నాయని తెలిపారు. విగ్రహ శైలినాటి చరిత్రకు సజీవసాక్ష్యాలు అని వాటిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని చెప్పారు. ఆయన వెంట కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఉన్నారు.

## చంద్రగ్రహణంతో వనదుర్గమ్మ ఆలయం మూసివేత



వనదుర్గా భవాని మాత ఆలయాన్ని మూసి వేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని మంగళవారం ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయాన్ని మూసివేశారు. మంగళవారం ఉదయం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయాన్ని మూసివేశారు. బుధవారం ఉదయం ఆలయాన్ని సంప్రోక్షణ చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ ఇఒ సార శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ అర్చకులు వివరించారు.

## భార్యల స్థానంలో భర్తల పెత్తనమా...!?

### -కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



మాట్లాడుతున్న అత్తు ఇమామ్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

సిద్దిపేటలో అత్యంత పదవిలో ఉన్న మహిళల స్థానంలో వారి భర్తల పెత్తనం కొనసాగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకుండా వారికి మద్దతు తెలుపుతున్నారంటూ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. మంగళవారం సిదిపేటలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులకు బదులు ఆమె భర్త రాజనర్సు మార్కెట్ కమిటి చైర్మెన్ విజేతకు బదులు ఆమె భర్త వేణుగోపాల్‌రెడ్డిలు పెత్తనం చెలా యిస్తున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెరొకరిది, ఊరు మరొకరిది అన్న చందంగా వ్యవహరిస్తున్నా అధికరులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించాలని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరి మధు, మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షుడు ఫయాజ్ అస్లోదుద్దిన్, అలీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ రాష్ట్ర బాధ్యుల ఎన్నిక

**సిద్దిపట ప్రభాతవార్త ప్రతినిధి**

ఉపాధ్యాయ సంఘం రాష్ట్రకార్యదర్శులుగా పబ్బతి శ్రీనాథ్‌రెడ్డి, సింగోజి జనార్థన్, కార్యవర్గసభ్యులుగా వంగ నర్సిరెడ్డి, సేవా దళ్ కో కన్వీనర్‌గా క్యాంతం మహేందర్‌రెడ్డిలను నియమించినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి, మురలీధర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## చెరువు గండి పూడ్చివేయండి

### ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్

**మెదక్, నవంబరు 8, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండలం చందంపేట-రుద్రారం గ్రామాల శివారులో అనుకోని ఉన్న పెద్ద చెరువుకు గండి పడిందని గ్రామస్థులు రెండు గ్రామాల సర్పంచులకు తెలిపారు. మంగళవారం విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డీఈ శ్రీనివాస చెరవు కట్టను పరిశీలించి బుంగను వెంటనే పూడ్చి వేయాలని సర్పంచ్‌లు శ్రీలత, లక్ష్మణ్‌లను ఆదేశించారు. ఆయన వెంట రెండు గ్రామాల పాలక వర్గం సభ్యులు ఉన్నారు.



పెద్ద చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్

# రైతుల కోసమే టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు

### సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, నవంబర్ 8, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి నేటి వరకు రైతును రాజు చేయాలన్నదే సిఎం కేసిఆర్ ప్రధాన లక్ష్యమని సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం నగరం గ్రామంలో పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంత కృషి చేశారో అంతకు ఎక్కువగా రైతుల సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ పని చేయడం జరుగుతుందన్నారు. నిజానికి రైతుల కోసమే ఏర్పడిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రైతుల ఆత్మహత్యలు ఉండేవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే సీఎం కేసిఆర్ పాలనలో రైతులకు రైతు బంధు, రైతు భీమ, 24 గంటల పాటు ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజేక్ట్‌తో ప్రతి ఎకరాకు సాగునీరు, పంట మద్దతు ధర కల్పించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కేవలం తెలంగాణ సర్కార్ అన్నారు. రైతుని రాజుగా చేయాలన్నదే కేసీఆర్ సంకల్పన్నారు. ఉమ్మడి జిల్లాలో దుబ్బాక నియోజకర్గంలోనే అత్యధికంగా వడ్లను పండించడం చాలా సంతోషమన్నారు. తెలంగాణ రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2060, బీ గ్రేడ్ రకానికి రూ. 2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు అన్ని వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల స్వరూప, ఎంపిటిసి మంద చంద్రసాగర్, చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బానల శ్రీనివాస్, పోతరెడ్డిపేట ఉప సర్పంచ్ కమ్మరి రవి, మండల ఫోరం మాజీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు ఆరుట్ల నారాయణరెడ్డి, స్వామి గౌడ్, పూదరి మల్లేషం, మండల కుమార్, టెకులపల్లి మాల్లరెడ్డి, జీడిపల్లి కిషన్, జీడిపల్లి సురేష్, జీడిపల్లి శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, చింతల కృష్ణ, ర్యాకం శ్రీరాములు, ఎల్కపల్లి స్వామి, దుబ్బరాజం, సిహెచ్ యాదగిరి, కొత్త కిషన్ రెడ్డి, గన్నె భూంరెడ్డి, ఎల్కపల్లి రాంచంద్రం, పాతూరి చిన్న శ్రీనివాస్‌గౌడ్, జీడిపల్లి భాస్కర్, సన్న సిద్ది రాములు, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



రామాలయంలో బారులుతీరిన భక్తులు

## అంగరంగ వైభవంగా రామునిబండ జాతర

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** ఎన్నోఏళ్ల చరిత్ర కలిగిన పురాతన ఆలయం శ్రీ కోదండ రామాలయం ఉత్సవాలు మంగళవారం స్థానిక సర్పంచ్ దుబ్బాక కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్దఎత్తున రాములవారిని దర్శించుకోవడానికి బారులుతీరారు.

**ఆలయం ప్రత్యేకత...**

వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ రామాలయం ముందు ఉన్న గుండం అత్యంత ప్రత్యేకమైనది. వివిధ గ్రామాలలో ఎవరైనా ప్రజలకు చర్మ వ్యాధులు వస్తే గుండంలోని నీటితో స్నానాలు ఆచరిస్తే వెంటనే మటుమాయం అవుతాయని నానుడి. అదేవిధంగా కార్తీకపౌర్ణమి రోజున పెళ్లికాని ఆడపడుచులు ఆలయం ముందు ఉన్న గరుడ స్థంబం వద్ద దీపాలు వెలిగించినట్లయితే తగిన వరుడు లభించి కోరిన కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకం.

**ఆలయ పునర్నిర్మాణానికి దాతల ఆర్థిక సహాయం**

ఆలయాన్ని పునర్ నిర్మించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలు సమర్పిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ రాములవారిని దర్శించుకొని ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళాన్ని అందించగా మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య రూ.10వేల విరాళం అందజేశారు. ఈ ఉత్సవాలు మంగళవారం, బుధవారం రెండు రోజులు జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమవంతు సహాయంగా విరాళం అందించి రాముని కృపకు పాత్రులు కావాలని స్థానిక సర్పంచ్ దుబ్బాక కుమార్ కోరారు.

## 14 నుంచి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్‌హజ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్మరూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫానిదర్గా) 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 14నుండి రెండురోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయని నిర్వహకులు తెలపారు. ఉత్సవాల కోసం ఇర్ఫాని దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించున్నారు. ఉత్సవాలను సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. సంగారెడ్డిలోని జైల్ మ్యూజియం వద్ద ఉన్న జామియా మసీదులోగల ఈ దర్గాలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి వివిధ దర్గాల ఫీఠాధిపతులు హాజరుకానున్నారని, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని దర్గా నిర్వహకులు తెలిపారు.



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక

## విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన ఉండాలి

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని గజ్వేల్ కోర్టు అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో పాన్ ఇండియాలో భాగంగా ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి చట్టాలపై కనీస అవగాహన లేకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటన్నింటికీ పరిష్కారం చూపడమే న్యాయ విజ్ఞాన సదస్సుల లక్ష్యమని, దేశంలో న్యాయం కల్పించడంలో న్యాయస్థానాలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని, ఎన్నో ఏళ్ళుగా పరిష్కారానికి నోచుకోని కేసులు లోక్ అదాలత్ వల్ల పరిష్కారం అవుతున్నాయని, రాజీ మార్గమే రాజమార్గం అని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్ బాలల న్యాయ చట్టం, మానవ అక్రమ రవాణా మొదలగు చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన దిశగా విద్యనభ్యసించాలని సూచించారు. తదనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, సమాజ సేవకులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింలు, అడ్వకేట్ బత్తుల రాజు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, అధ్యాపకులు చంద్రకళ, శారద, శ్రీలత, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మాచారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలి : కిరణ్‌కుమార్

**కోహెడ, నవంబరు 8, ప్రభాతవార్త :** తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచితే సమాజంలో నేరాలను అరికట్టవచ్చని పారాలీగల్ అడ్వకేట్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కిరణ్ మాట్లాడుతూ నాలుగున్నరలక్షలలోపు సంవత్సర ఆదాయం ఉన్నవారికి కోర్టుకేసుల పరిష్కార విషయంలో న్యాయ సహాయాన్ని అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కక్షిదారులకు ఉచితంగా సేవలు అందిస్తుందని, సమస్య పరిష్కారం కాకుంటే కోర్టులో ఏ విధంగా కేసు వేయాలో సలహాలు ఇస్తుందన్నారు. 1నుండి 18 సంవత్సరాలలోపు అబ్బాయిలు, అమ్మాయి నేరానికి పాల్పడినా వారిపై ఫోక్సో చట్టం కింద శిక్షించడం జరుగుతుందన్నారు. ప్రజలు సివిల్ కేసులను పెద్ద మనుషుల సమక్షంలో రాజీమార్గంలోనే పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటరీలు చిట్యాల కావ్య, సంపత్, శంకర్, స్వరైప, ఎల్లవ్వ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కులను కాలరాసిన రాష్ట్ర ప్రభుత్వం

### -తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్



మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్

**మెదక్, నవంబర్ 8 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హక్కులను పూర్తిగా కాలరాసిందని, వారికి సకాలంలో వేతనాలు చెల్లించకుడా తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు ఆరోపించారు. మంగళవారం మెదక్‌లో ఒక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సకల జనుల సమ్మెతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలు, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవుల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదనితెలిపారు. స్థానికత ఆధారంగా సాధించుకున్న స్వరాష్ట్రంలో ఉపాధ్యాయులు జీవో 317 వల్ల స్థానికత కోల్పోయి ఇతర జిల్లాల్లో పనిచేసే దుస్థితి ఏర్పడిందని, స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను వారి వారి స్వంత జిల్లాలకు పంపే వరకు తపస్ పోరాటం చేస్తుందన్నారు. పేద పిల్లలకకు చదువుకునే సర్కార్ బడుల్లో సరిపడ టీచర్లు లేక విద్యార్థులు నాణ్యమైన విద్యకు నోచుకోవడం లేదన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచే స్కావెంజర్లను నియమించాలని రెండేళ్లుగా మొర పెట్టుకుంటున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భాష పండితులను, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని, పాఠశాల నిర్వహణ గ్రాంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. టీచర్ల ఓట్లతో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారు ప్రభుత్వానికి తొత్తులుగా మారి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించే వరకు తపస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నర్సింలు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



కొండపోచమ్మ ఆలయానికి పాదయాత్రగాచేరుకున్న తీగుల్ గ్రామ ప్రజలు

## తీగుల్ మండలం కావాలని ముడుపుకట్టిన గ్రామ ప్రజలు

### -వంద రోజులకు చేరిన రిలే నిరాహారదీక్షలు

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ మనస్సు మార్చి తీగుల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించేవిధంగా చేయాలని శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని వేడుకున్నామని తీగుల్ గ్రామ సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు, మండల సాధన సమితి సభ్యులు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1వ తేదీ నుండి తీగుల్ గ్రామంలో సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి వంద రోజులకు చేరుకోవడంతో తీగుల్ గ్రామం నుండి కొండపోచమ్మ దేవాలయం వరకు పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాదయాత్ర చేపట్టి కొండపోచమ్మ అమ్మవారికి తమ మొర ఆలకించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ మనస్సు మార్చి తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించేలా చేయాలని అమ్మవారికి ముడుపు కట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ తమ గ్రామం మండల ఏర్పాటుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, గ్రామ ప్రజల అభీష్టం మేరకు తమ గ్రామాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీశ్‌రావు చొరవ తీసుకొని వెంటనే నూతన మండలంగా ప్రకటించాలని కోరారు. తమ గ్రామం మండలంగా ఏర్పాటు అయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు మహేందర్‌రెడ్డి, జంగని అయిలయ్య, జర్నలిస్టు పరశురాం, గర్నెపల్లి కృష్ణమూర్తి, ఈశ్వర్, ఉపసర్పంచ్ అయిలయ్య, అశోక్, రాజు, నర్సింహ్మారెడ్డి, మనోజ్, ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, బాల్‌రెడ్డి, బిక్షపతి, ఆంజనేయులు, బాలమణి, రాములమ్మ, కర్ణాకర్‌రెడ్డి, ప్రవీణ్, మల్లేశం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మంగళవారం రోజున పట్టణంలోని మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ ప్రజలతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శివున్ని వేడుకున్నట్లు తెలిపారు.



గంజాయి మొక్కలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

## పత్తి పంటలో గంజాయి సాగు

### -ధ్వంసం చేసిన పోలీసులు

**ఝరాసంగం, నవంబరు 8, ప్రభాతవార్త:** పత్తి పంటలో అక్రమంగా సాగవుతున్న గంజాయి మొక్కలను పోలీసులు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని తుమ్మన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. జహీరాబాద్ రూరల్ సిఐ భరత్ కుమార్ కథనం ప్రకారం...నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలోని సర్వే నంబర్ 48/ఇ/2లో, సర్వే నంబర్ 10/ఆ/1/1లో రైతులు బండి జనార్ధన్, పట్లోళ్ల మోహన్‌రెడ్డిలు సాగు చేస్తున్న గంజాయి మొక్కలను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. దాడుల్లో రెవిన్యూ అధికారులతో పాటు ఝరాసంగం, హద్నూర్, రాయికోడ్ పోలీసు ఠాణాల ఎస్ఐలు రాజేందర్‌రెడ్డి, వినయ్‌కుమార్, ఏడుకొండలు ఆయా ఠాణాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఎకరాల్లో వరి పంట దగ్ధం

**వెల్దుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:**

2 ఎకరాల 19 గంటల వరి పంట దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని మానెపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మానెపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు కొయ్యకాళ్లను తగులబెట్టడంతో ప్రమాదవశాత్తు గాలికి మంటలు వ్యాపించి సుమారు 15 ఎకరాల వరకు మంటలు చెలరేగాయి. అందులో 2 ఎకరాల 19 గుంటల భూమిలో వరి పంట ఉండగా పూర్తిగా దగ్ధమైందని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి తెలిపారు. విషయం తెలియగానే సంఘటన స్థలాన్ని వెళ్లి పరిశీలించడం జరిగిందని, 2 ఎకరాల 19 గంటల భూమిని రైతులు చిట్యాల నర్సాగౌడ్, చిట్యాల కిష్టాగౌడ్, గుడికాడి భూమయ్యలకు చెందిన భూమిగా గుర్తించడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు అంచనా వేసి పైఅధికారులు నివేదిక పంపడం జరుగుతుదని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, రైతులు ఉన్నారు.



దగ్ధమైన వరి పంటను పరిశీలిస్తున్న ఆర్ఐ సందీప్, ఏఈవో గౌతమి



విద్యార్థిని సృష్టి జూపూడిని లీడర్ అవార్డుతో సన్మానిస్తున్న దృశ్యం

## గీతం విద్యార్థినికి మహిళా లీడర్ అవార్డు

**సంగారెడ్డి, నవంబరు 8, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని బీటెక్ చివరి ఏడాది విద్యార్థిని సృష్టి జూపూడిని హైద్రాబాద్‌లో జరిగిన వరల్డ్ ఉమెన్ కాంగ్రెస్ వారు తెలంగాణ మహిళా లీడర్ అవార్డును అందచేసినట్లు అవార్డు కమిటి ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థిని సృష్టా నిబద్ధత, అత్యుత్తమ ప్రదర్శన, సమాజానికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు అందచేసినట్లు పేర్కొన్నారు. సృష్టి జూపూడి 17 ఏటనే ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా ప్రపంచ వేదిక (2017, 18 ప్రపంచ ఛాంపియన్ షిఫ్)లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిందని గుర్తు చేశారు. ట్రిక్స్ సీసీఐకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా, హబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా యూత్ అంబాసిడర్‌గా సేవలందిస్తున్నారన్నారు. అతి చిన్న వయసులోనే అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న సృష్టిని గీతం డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించినట్లు ప్రకటించారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్రం రద్దు చేయాలి

### టిఆర్ఎస్‌కెవి నేత వరప్రసాద్‌రెడ్డి


మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబరు 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేయాలని టీఆర్ఎస్కెవీ జిల్లా నాయకులు వర ప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసినట్లు కార్మిక వ్యతిరేక చట్టాలను సైతం కేంద్రం రద్దు చేయాలని, చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మంగళవారం బొల్లారం పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సులో వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. శతాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని వేళలు,కనీస వేతనాలు, సామాజిక భద్రత తొలగింపుకు కేంద్రం కంకణం కట్టుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, నరసింహారెడ్డి, రాజయ్య, గోవింద్‌రెడ్డి, వెంకటయ్య, చక్రపాణి, లక్ష్మణ్, నాగిరెడ్డి, పద్మ, హెచ్ఎంఎస్, సిఐటియు, టిఆర్ఎస్కెవి, ఆటో యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 8, ప్రభాతవార్త:**



మాట్లాడుతూన్న జిల్లా ముదిరాజ్ సంఘం సభ్యులు

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా నినాదంతో ఈనెల 21న ప్రతి గ్రామం, పట్టణంలో ముదిరాజ్ జెండా ఎగర వేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పిలుపు నిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలోని ముదిరాజ్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 21న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జెండా ర్యాలీ నిర్వహించి ఐక్యత చాటలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యం, ఉపాధ్యక్షులు విజయభాస్కర్, కంది మల్లేశం, జిల్లా కోశాధికారి చాపలు హన్మంతు, జిల్లా ఆర్గనైజరు సుధాకర్, కన్వీనర్ సిహెచన యాదగిరి, కొండాపూర్ మండల కన్వీనర్ ప్రభాకర్, సంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఉపాధ్యక్షులు తిరుమల రావు, జిల్లా నాయకులు, నక్కల శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, నర్సింలు, విజయ, వెంకట్, నందు తదితరులు పాల్గొన్నారు.

## 13న వీరశైవ లింగాయత్ సభ్యులకు కార్తీక వనభోజనం

**సదాశివపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డిలోని వీరశైవ లింగాయత్ సభ్యులందరికి కార్తీక వనభోజనం, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహిండం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సకుటుంబ పరివార సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మమ్మల్ని ఆశీర్వదించాలన్నారు.

## స్థానికులకు ఉపాధి ఉద్యోగాలు ఇవ్వడం లేదు

### బిజెపి అధ్యక్షుడు నాగప్రభుగౌడ్

**హత్నూర, నవంబర్ 8, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ విలేకర్లతో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ హత్నూర మండలంలో దాదాపు 15 కంపెనీలు ఉన్న స్థానికులకు విద్యార్హత ఉన్న ఉపాధి ఉద్యోగులు ఇవ్వడం లేదని డిగ్రీలు, పీజీలు చేసిన యువత పొట్టచేతల పట్టుకుని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లారని పేర్కొన్నారు. పెద్దస్థాయి ఉద్యోగాల్లో స్థానికులకు ఇవ్వకపోగా లేబర్ హెల్పర్ పనులకు కూడా స్థానికులకు కాదని, స్థానికేతరులకు ప్రాధాన్యం ఇవ్వడం సరైన విధానం కాదని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన స్థానికులకు ఉపాధిహామీ విస్మరించడాన్ని అధికార పార్టీ నాయకులు కంపెనీల్లో ఇచ్చే మాముళ్లు తీసుకుంటూ ఇక్కడ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కంపెనీలో స్థానికుల కోసం బిజెపి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి హత్నూర మండల ప్రధాన కార్యదర్శి నవిన్, బిజెవైఎం నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ నిఖిల్ గౌడ్, హత్నూర మండల బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, కొలని రవి, ప్రశాంత్, పేంటేష్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగప్రభుగౌడ్

# దళితుల పాదయాత్రను విజయవంతం చేయాలి

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్

**సంగారెడ్డి, నవంబర్ 8 ప్రభాతవార్త:**

అంబేద్కర్ జెండాను అవమానపర్చిన కంగ్టి మండలంలోని ఎన్కెమూరి గ్రామంలోని అగ్రకులాలకు చెందిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్‌భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదిన ఎన్కెమూరి గ్రామంలో కొందరు అగ్రకులాలకు చెందిన నాయకులు అంబేద్కర్ జెండాను అవమానపరిచారు. అవమానించిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయనట్లయితే ఈనెల 14వ తేదీన ఎన్కెమూరి గ్రామం నుంచి కంగ్టినమండల కేంద్రం వరకు దళితుల ఆత్మగౌరవ పాదయాత్ర చేస్తామని ఆయన హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేదావి అంబేద్కర్ ఫొటోతో ఉన్న జెండాను కొందరు అవమానించిన సంగతి తెలిసిందేనన్నారు. గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులను ప్రశించగా ఎనిమిది మంది దళితులపై అక్రమ కేసులుపెట్టడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈనెల 14న జరిగే దళితుల ఆత్మగౌరవ పాదయాత్రలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, సీఐటీయు జిల్లా నాయకులు చిరంజీవి, బీఎస్పీ జిల్లాకార్యదర్శి పండరి, లంబాడ హక్కుల పోరాట నాయకులు ప్రకాష్‌రాథోడ్, దళిత నాయకులు గాజులపాడ్ సంతోష్, బిమ్‌సేన, సల్మాన్ రాజు, మోశప్ప, పి.నర్సింలు, శ్రీను, సామేల్, నర్సింలు, దళిత నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అతిమేల మాణిక్యం

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి : ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**


చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాతూరు, ఇప్పలగూడెం, మర్కుక్ గ్రామాల్లోని చెరువుల్లో ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, స్థానిక సర్పంచ్‌లతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఉచితంగా అందించిన చేపపిల్లలతో మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. మత్స్య కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ వాహనాలను సబ్సిడీపై అందజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు ప్రభుత్వంఅందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నాయకులు రాజు, బాల్‌నర్సయ్య, మహేష్, మల్లేశ్, ప్రవీణ్, నరేష్, సాయి, ముదిరాజ్ సంఘం నాయకులు లింగ సత్యనారాయణ, తీగుళ్ల స్వామి, దండు సత్తయ్య, పుట్ట రమేష్, పేర్ల బాబు, లింగ స్వామి,శివ, పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**దుబ్బాక, నవంబర్ 8, ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న పేదవారి జీవితాల్లో వెలుగులు నింపాయని టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన గాడిపల్లి వంశీకి రూ. 60 వేలు, టెకులపల్లి శ్రీనివాస్‌రెడ్డికి రూ. 20 వేలు, ఆరెపల్లి గ్రామానికి చెందిన శెట్టి పద్మకు రూ.18 వేలు, పత్తి గౌరవ్వకు రూ. 15 వేల ఐదు వందలు, చెత్తిరి రాజయ్యకు 25 వేలు, దాసర్ల రాంచంద్రంకు 13 వేల ఐదు వందల సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా దుబ్బాకలోనే 234 మంది లబ్దిదారులకుగాను రూ. 64 లక్షలకు పైగా సిఎం సహాయ నిధి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజి రెడ్డి, ఎంపిటిసి మంద చంద్రసాగర్,గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, శెట్టి కృష్ణమరాజు, ఉప సర్పంచ్ రవి, టెకులపల్లి మల్లారెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పాతూరి శ్రీనివాస్ గౌడ్, ర్యాకం శ్రీరాములు, చిన్న శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్, నవంబరు 8, ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింతకింది కవిత, ఇప్ప శ్యామల కుటుంబాలను అలాగే అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొంగరి రాజమణి ని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం గజ్వేల్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.ఆయన వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నీల స్వామి, గజ్వేల్ రామచంద్రం, సుకేందర్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబాలకు మామిడి మోహన్‌రెడ్డి పరామర్శ

**రాయపోల్, నవంబరు 8, ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం రాయపోల్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను దుబ్బాక నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.చింతకింది కవిత, ఇప్ప శ్యామల కుటుంబాలను పరామర్శించి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొంగరి రాజమణి ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి,జీవన్‌రెడ్డి, రాజుగౌడ్, బాసం నర్సింహారెడ్డి,నవీన్ ఉన్నారు

## గోపాల్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బెజ్జంకి ప్రభాతవార్త ప్రతినిధి**

బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామ మాజీ సర్పంచ్,టీఆర్ఎస్ నాయకులు పొన్నమనేని గోపాల కిషన్ రావు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి సానుభూతి తెలిపారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి,నాయకులు తిరుపతి, లక్ష్మన్, శ్రీనివాస్‌గుప్త, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దహన ఖర్చులకు ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** పట్టణంలోని నల్లరాళ్లవాడకు చెందిన నాగరాజు సోమవారం రోజున రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారన్న విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి నాగరాజు అంత్యక్రియలకు రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు సూదుల సురేష్, అనిల్, తుమ్మ రాజు, కాలనీవాసులు సతీష్,శ్రీనివాస్,రాజేష్ పాల్గొన్నారు.

## మీసేవా అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా సాయిరాం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

తెలంగాణ మీసేవ సిద్దిపేట అసోసియోషన్ ఇటీవల మీసేవా ఆపరేటర్లు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గతంలో మీసేవ ఆపరేటర్ల భవిష్యత్తు గురించి పాలసాయి రాం ఎన్నో సలహాలు సూచనలు ఇచ్చిన నేపద్యంలో ఆయనను గౌరవ సలహాదారునిగా ఎన్నుకున్నట్లు ఆపరేటర్లు మంగళవారం రోజున తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ సంఘం అధ్యక్షుడు యూసఫ్,కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, మద్దికుంట శ్రీకాంత్, ఫీరోజ్, శంరాచారి, వెంకట్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 28వ రోజుకు చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

**తొగుట, నవంబరు 8, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కోటిలింగాల అయ్యప్ప సన్నిధానము నుండి శబరిమల అయ్యప్ప సన్నిధానంకు స్వాముల పాదయాత్ర నేటికి 28 రోజులకు చేరుకొని 860 కిలోమీటర్లు కర్ణాటక నుండి తమిళనాడుకు చేరుకుంది.ముస్తాబాద్ గురుస్వామి సలహా పర్యవేక్షణలో గురుస్వామి సంఘం మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా పాదయాత్ర ఇంకా 440 కిలోమీటర్లు ప్రయాణించి అయ్యప్ప సన్నిధానం చేరుకోనుంది. ఈ సందర్భంగా గురుస్వామి తొగుట మండల వైస్ ఎంపీపీ కాన్గల్ వాస్తవ్యులు బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లా ప్రజలు, తొగుట, కాన్గల్ గ్రామ ప్రజలకు అయ్యప్ప కరుణకటాక్షాలు అందాలని కోరుకుంటున్నాని అన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట వాస్తవ్యులు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, మనదీప్‌రెడ్డి,చిన్నగుండవెల్లి సర్పంచ్ రఘోత్తం రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ప్రహ్లాద్‌రావు, నర్సింగ్‌రావు, కన్నెస్వాములు శేఖర్, రాజు, రామస్వామి, ప్రణీత్ వినయ్, సముద్రాల శ్రీకాంత్, కిషన్, సంపత్, అశోక్ స్వాములు పాల్గొన్నారు.

## గడిపెద్దాపూర్ యువతి అదృశ్యం

**అల్లాదుర్గం, నవంబర్ 8, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన కెరూర్ స్వర్ణలత (22), సోమవారం సాయంత్రం 4 గంటలకు ఇంట్లో నుండి వెళ్లి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులకు, స్నేహితులకు ఫోన్‌చేసి అదగగా అచూకి లభించలేదు. తిరిగి మంగళవారం నాడు తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసినట్లు అల్లాదర్గం ఎస్ఐ దేవిదాస్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**మెదక్, నవంబర్ 8, ప్రభాతవార్త:**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు సద్వినియోగం చేసుకోవాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం రేగోడ్ పిఎసిఎస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్‌చేసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా కొత్వాన్‌పల్లిసెంటర్‌ను పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఎ గ్రేడ్ వడ్లకు 2060 రూపాయలు, బి గ్రేడ్ వడ్లకు 2040 రూపాయల చొప్పున ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, టిఆర్ఎస్ పార్టీ రేగోడ్ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచ్‌లు నర్సింలు, రవీందర్, సిద్దారెడ్డి, విజయలక్ష్మి, గురునాథ్‌రెడ్డి, అనిత, మానెప్ప, సుమంత వినోద్‌కుమార్, ఎంపిటీసీ నర్సింలు, పిఎసిఎస్ సీఈఓ ఆఫీజ్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ మోఈజ్, మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ సంగయ్య, రాములు, నాయకులు, కృష్ణమూర్తి యాదవ్, భూమిరెడ్డి, మర్పల్లి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

**కంది, నవంబరు 8, ప్రభాతవార్త:** పొలంలో ట్రాక్టర్‌తో పనులు చేసేందుకు వచ్చిన వ్యక్తి భూమి యజమానిపై అసభ్యకరంగా మాట్లాడటంతో పాటు వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రకరణ్ ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని కలివేముల గ్రామానికి చెందిన సాదు లావణ్య (26)కు చెందిన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నే పనిచేసేందుకు మల్లయ్య(40)ని పిలిపించుకున్నారు. భూమిలో దున్నే పనులు పూర్తిచేసిన మల్లయ్య లావణ్యతో అసభ్యకరంగా మాట్లాడాడన్నారు. విషయాన్ని లావణ్య భర్త రాంచందర్ దృష్టికి తీసుకు పోగా మల్లయ్యను ప్రశ్నించేందుకు వెళ్లిన రాంచందర్‌పై సైతం మల్లయ్య దాడిచేశాడని, లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై వివరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన బిజెపి నేత

**సంగారెడ్డి, నవంబరు 8, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీలో అనాథ, నిస్సాహాయకుడు అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ధర్మేందర్ పాండేను భారతీయ జనతా పార్టీ నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన స్వంత కారులో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం నుంచి జీవనోపాధికి వచ్చిన కుటుంబ సభ్యులు ఎవరూ లేని ధర్మేందర్ రోడ్డుపై అవస్థలు పడటాన్ని గమనించిన ఆనంద్ కృష్ణారెడ్డి బాధితుడి వివరాలు తెలుసుకుని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. నిస్సహాయకులకు అందించే సేవతో కలిగే ఆనందం అంతా ఇంతకాదని ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పేదలను ఆదుకునేందుకు రౌండ్ ద క్లాక్‌గా సేవలందిస్తానని ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## బస్సు నడపాలంటూ గ్రామస్థుల వినతి


నర్సాపూర్ డిపో ఇన్‌చార్జికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, నవంబర్ 8, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవల్లి గ్రామంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు బస్సు గురించి ఎన్నో అవస్థలు చెందుతున్నారని చెప్పి నల్లవల్లి ఎంపిటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి బస్సు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నర్సాపూర్ డిపో వాళ్ళతో మాట్లాడి వారికి తమ వినతిప్రతాన్ని అందజేయడం జరిగింది. వినతిపత్రాన్ని నర్సాపూర్ డిపో ఇన్చార్జి కు నల్లవల్లి గ్రామ సర్పంచ్ దోమదుగు శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు శంకర్ యాదవ్, శివకుమార్ కలిసి ఈ యొక్క వినతిపత్రాన్ని అందజేశారు. నర్సాపూర్ డిపో ఇంఛార్జ్ సానుకూలంగా స్పందించి అతి తొందరలో నల్లవల్లి గ్రామానికి బస్సు వచ్చే విధంగా ప్రయాత్నాలు చేస్తానని తెలియజేశారు.

## చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే


చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 8, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు,బంధంకొమ్ము చెరువులలో మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి 3లక్షల 52వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రధాన చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయడమే కాకుండా మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, బిజిలి రాజు, నవనిత జగదీష్, చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు ఆంజనేయులు, కార్యకర్తలు, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయ నిర్మాణానికి విరాళం

**సంగారెడ్డి, నవంబర్ 8, ప్రభాతవార్త:** బొల్లారంలోని బీరప్ప కాలనీ వెలసిన బీరప్ప దేవాలయ నిర్మాణానికి రామచంద్రాపురం పట్టణంలో రాష్ట్ర బిజెపి మహిళ మెర్చ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి గృహంలో మంగళవారం ఆలయ కమిటి సభ్యులకు లక్ష పదహారు వేల రూపాయలను వారు ఆమె అందజేశారు. కార్యక్రమంలో కుర్మ నారాయణ, కుర్మ యాదయ్య, కుర్మ జీతయ్య, కౌన్సిలర్ శ్రీకాంత్, సాయి యాదవ్ పాల్గొన్నారు.


1,00,116 వేల విరాళంగా అందజేస్తున్న గోదావరి అంజిరెడ్డి

**PUBLIC NOTICE**

The General public hereby informed that **UPENDRA YADAV S/o BHAGIRATH YADAV,** aged about 21 years, Occ: Business, Resident of Ward No.4, Nawdhiha, Panchayat Dagarnawa, Thana Mark Murukmanai, Koderma, Jharkhand-825418 has approached the Shriram City Union Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **UPENDRA YADAV S/o. BHAGIRATH YADAV,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot bearing No.4, admeasuring area of 150 Sq.Yds., in Sy.Nos. 5/A2, 6/A1, 5/A3, 6/A2, 762/A1, 762/A2, 7/A, 619/AA, 621/AA, 622/AA, 625/AA, 627/AA, 628/AA, 620/AA, 5/AA, 6/AA, 763, 760/A1, 760/AA1, 761, 760/E, 760/AA2, 760/AA2, 759/AA1, and 759/AA2, in "SILVER COAST", Situated at Cheriyal Village and G.P., Kandi Mandal, Sangareddy District., and bounded by: NORTH: Plot No.5, SOUTH: Plot No.3, EAST: Plot No.1, WEST: 30' Wide Road.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. ERUPULA BALANARASAIAH S/o Sri. NARSAIAH,** aged about 59 years, Occ: Agriculture, R/o. Yavapur Village, Toopran Mandal, Medak District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. ERUPULA BALANARASAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and Parcel of Open Plot No.218/Estern Part, admeasuring 100 Sq.yds., or 83.61 Sq.mts., (Out of 200 Sq.yds.,) in Survey No. 20/1^A1, Residential Area, Situated at Hussainpur Village, Toopran Mandal, Medak District, Regn. Sub-Dist: Toopran, Regn. Dist: Medak at Sangareddy, Grampanchayath Hussainpur, M.P.P. Toopran, Z.P.P. Medak, Telangana State and bounded by: NORTH : Plot No.229, SOUTH : Road, EAST : Plot No.219, WEST: Plot No.218/Western Part (Chetlapalli Gurumurthi).

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**


మహాసభల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్ తదితరులు

## ఎఐటియుసి మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్

**మెదక్, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఈనెల 27,28, 29 తేదీ ల్లో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐటీయూసీ తెలంగాణ 13వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ అన్నారు.మంగళవారం రామాయంపేటలో మహాసభల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంతా ప్రైవేటు పరం చేస్తుందని, సామాన్య ప్రజలపై భారం మోపుతుందన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ హాజరుకావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికులు మర్కు శ్రీరంగం, దోమకొండ సత్యనారాయణ, మర్కు రాములు, మర్కు సాయిలు, మర్కు సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల 'అలై బలై'ను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న జై భీమ్ సంఘం సభ్యులు

**మెదక్, నవంబర్ 8, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా జైభీమ్ సంఘం ఆద్వర్యంలో ఈనెల 11వ తేదీన నిర్వహించ తలపెట్టిన అలై బలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై భీమ్ సంఘం సభ్యులు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఎస్సీ ఐక్య పోరాటం కోసం రామాయంపేట, మెదక్ రోడ్డులోని శ్రీకరా మినీ ఫంక్షన్‌హాల్లో అలై బలై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి అంశాలపై సమావేశం ఉంటుందని వివరించారు. జిల్లా నలుమూలల నుండి ఎస్సీ యువత, ఎస్సీ నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జై భీమ్ సంఘ సభ్యులు పాతూరు రాజు, ఉషన్నగళ్ల మురళి, దుబాసి సంజీవ్, లద్ద నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ దేవాలయానికి లక్ష రూపాయల విరాళం

**శివ్వంపేట, నవంబర్8 ప్రభాతవార్త:** దైవ సంకల్పం గల వ్యక్తిగా ప్రశంసలు పేరు గాంచుతూ, నిరుపేదలను తక్షణమే ఆదుకుంటున్న సంఘ సేవకులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను పలువురు అభినందిస్తున్నారు. మహేష్‌గుప్త విషయంలో ఈ ప్రాంతంలో మహా వ్యక్తిగా భావిస్తున్నారు. దేవాలయాల నిర్మాణం కోసం తన సంపాదనలో భాగంగా లక్షలాది రూపాయలు విరాళాలుగా అందిస్తున్నారు. ఈ సందర్భంలో మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న బంగారమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.1,01,016 సర్పంచి అనూష అశోక్‌గౌడ్ సమక్షంలో గ్రామస్తులకు అందజేశారు. అదేవిధంగా చిన్నగొట్టిముక్కుల గ్రామంలో కూడా నజీర్ కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాలమణి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, ఎల్లేశం, సలీమ్, పాపయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని


విద్యార్థిని నితన్య సిరికి బ్లాక్ బెల్ట్‌ను ప్రధానం చేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో సోమవారం ఉదయం రెన్‌జుకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వారు బ్లాక్ బెల్ట్ పరీక్షలు నిర్వహించినట్లు కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థిని నితన్య సిరి బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. నితన్య సిరి 5 సంవత్సరాలుగా కరాటే మాస్టర్స్ నాగేష్, దినకర్ వద్ద శిక్షణపొందుతున్నట్లు తెలిపారు. ఈ కరాటే బెల్ట్ పరీక్షలకు ఎగ్జామినర్‌గా రెన్‌జుకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ నగేష్,అబ్జర్వర్‌గా విద్యాసాగర్‌లు వ్యవహరించారు.నాగేష్ మాస్టర్ బెల్టులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శారీరకంగా, మానసికంగా దృడంగా ఉంటారని, కరాటే ఒలంపిక్స్‌లో, ఆసియా, స్కూల్ గేమ్స్‌లో, యూనివర్సిటీ స్థాయిలో కూడా ఉందని అన్నారు. మహిళలకు, ఆడపిల్లలకు ఈ రోజుల్లో కరాటే ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలలో కరాటనే ప్రవేశపెట్టాలన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన టిఆర్ఎస్ శ్రేణులు


ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన మండల టీఆర్ఎస్ శ్రేణులు

**వెల్దుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:** మునుగోడులో టీఆర్ఎస్ గెలుపొందడంతో మంగళవారం టీఆర్ఎస్ మండఅల నాయకులు హైదరాబాద్‌లోని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి నివాసానికి తరలి వెళ్లారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. పెండింగ్‌లో ఉన్న పనులకోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లేశంగౌడ్, శంకర్‌రెడ్డి, శేఖర్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీల 'అలై బలై'ను విజయవంతం చేయాలి

### -జై భీం సంఘం నాయకులు హన్మకొండ దయాసాగర్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త:** ఎస్సీల ఐక్యతకై అలై బలై కార్యక్రమం విజయవంతం చేయాలని జై భీం సంఘం నాయకులు హన్మకొండ దయాసాగర్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో శుక్రవారం జరిగే కార్యక్రమంలో విద్య, వైద్యం అభివృద్ధి అంశాలపై మెదక్ జిల్లా జై భీం సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుండి ఎస్సీ యువత, ఎస్సీ నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, షాన్ రేంజర్ల రాజేష్, ఎమ్మార్పీఎస్ గుర్రాల శ్రీనవాస్, ప్రొఫెసర్ జయరాజ్, టీఎన్‌జీవో నాయకులు జెల్లా సుధాకర్, జేఏసీ నాయకులు నడిమల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, కొక్కెర భూమయ్య, దొమ్మాట శివరాజ్, వివిధ నాయకులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే

**టేక్మాల్, నవంబరు 8, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమంకోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లోనేధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూపదశరథ్, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, ఉప సర్పంచ్ శంకరమ్మ, ఎఈఓ లక్ష్మీ, ఐకెపిసిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్, వినోద, నర్సమ్మ, నాయకులు శంకర్, శ్రీనివాస్, ఈశ్వరప్ప, బాలయ్య, గోపాల్,గంగయ్యలతో పాటు తదితరులున్నారు.

కాగా టేక్మాల్, ఎల్లంపల్లి, కాద్లూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, సహకార సంఘం చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, సర్పంచ్ సుప్రజ భాస్కర్, సత్యనారాయణ, యాదయ్యలు ప్రారంభించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, మాజీ ఎంపిటీసీ సిద్దయ్య, మైనార్టీ జిల్లా నాయకులు సలీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, ఎల్లుపేట సర్పంచ్ సాయిలు, నాయకులు పాపయ్య, శేఖర్‌రెడ్డి, కిషన్, సుధాకర్,కిశోర్ మహేంధర్, సత్యగౌడ్, సీఈఓ వేణు పాల్గొన్నారు.


బొడ్మట్‌పల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తదితరులు

# కార్మికులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** కార్మికులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామ చౌరస్తాలో మంగళవారం టిఆర్ఎస్‌కెవి ఆటో కార్మికుల జెండాను ఆ సంఘం నాయకులతో కలిసి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలుస్తుందని, రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తింపజేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఆటో కార్మికులకు ఆర్టీఏ, పోలీస్ శాఖ ఎన్నో ఇబ్బందులకు గురిచేసేదని, ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా కార్మికులకు మేలు చేకూరేలాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆటో కార్మికులు టిఆర్ఎస్ పార్టీ పక్షాన ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఆటో కార్మిక సంఘాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేసి ప్రభుత్వం అందించే గుర్తింపుకార్డులను పొందేవిధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, టిఆర్ఎస్‌కెవి నాయకులు బాలరాజు, సర్పంచ్‌లు మంజులశ్రీరాములు, మాధవిరాజిరెడ్డి, లక్ష్మీరాములుగౌడ్, ఎంపిటిసి గోలి నరేందర్, ఆటో కార్మికులు లక్ష్మణ్, దాసు, రాజు, బాల్‌నర్సయ్య, జగతి, నర్సింలు, కుమార్, చంద్రం, శ్రీను, నాగరాజు, నరేష్, మహేష్, జహంగీర్, సుధాకర్, కనకయ్య, నరేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.


టిఆర్ఎస్‌కెవి జెండా ఆవిష్కరిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి


మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతంగా నిర్వహించాలి

### జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** జిల్లాలో చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతంగా నిర్వహించాలని జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో జిల్లా చెకుముకి సంబరాల సన్నాహక కార్యక్రమంలో బాగంగా నర్సాపూర్‌లో జెవివి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ జిల్లాలో చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ చెకుముకి సైన్స్ సంబరాలు నవంబర్ 18 న పాఠశాల స్థాయిలో, నవంబర్ 22న మండల స్థాయిలో, నవంబర్ 27న జిల్లా స్థాయిలో ఈ చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహించి సైన్స్‌పట్ల అవగాహన కల్గించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జెవివి కార్యకర్తలు పందరి,శ్రీనివాస్, మోహన్‌రావు, బాబురావు, నాగుల్‌మీరా, రవిరాజ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ

**దౌల్తాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఫంక్షన్ హాల్‌లో స్వర్గీయ ఉపాధ్యాయులు బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ మంగళవారంరోజు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి,నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులతో కలిసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్‌విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్లమహిపాల్,ఎంఈఓ వెంకటయ్య,గ్రామ సర్పంచ్ శిరీష, పంచాయితీ కార్యదర్శి ఆనంద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చెరువులో చేపపిల్లలను వదిలిన ముదిరాజ్ సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్8,ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను పెద్దచెరువులో 30వేల చేపపిల్లలను వదలడం జరిగిందని సంఘం సభ్యులు అన్నారు.చేపపిల్లల పంపిణీ ద్వార చెరువులలో చేపలు పెరిగిన తర్వత వాటిని అమ్మడం ద్వార ముదిరాజ్‌లకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కృష్ణ,వెంకటేషం, బిచ్చన్న, రాములు, విష్ను, జాను, శ్రీను,శి వ, సంఘం నాయకులు పాల్గొన్నారు.


నూతన అధ్యక్ష, కార్యదర్శులకు నియామకపత్రాలు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

## టిఆర్ఎస్‌కెవి నూతన అధ్యక్షులకు సన్మానం

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్‌కెవి గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతని ఆసా ఆధ్వర్యంలో పలు మండలాలలో నూతనంగా టిఆర్ ఎస్‌కెవి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులను ఎన్నుకున్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌ల చేతులమీదుగా వారికి నియామకపత్రాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. గజ్వేల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవిశెట్టి దయాకర్, గజ్వేల్ మండల అధ్యక్షునిగా కొత్తపల్లి కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎండి.ముజీబ్, ప్రధాన కార్యదర్శిగా పంజాల నర్సింలుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలకంఠం శ్రీకాంత్, కుకునూర్‌పల్లి మండల అధ్యక్షునిగా పేర్ల రమేష్, మర్కుక్ మండల అధ్యక్షునిగా గుర్రాల మహంకాళిలను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డితో పాటు టిఎటియు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, ప్రధాన కార్యదర్శి శాగర్ల బాల్‌రాజ్‌యాదవ్, సాయికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, సీనియర్ నాయకులు కల్యాణ్‌కార్ నర్సింగరావు, బిసిసెల్ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, కౌన్సిలర్లు గుంటుకు రాజు, సమీర్, ఎల్లయ్య, బాకి స్వామి, టిఆర్ఎస్‌కెవి ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండి.కరీం, ప్రధాన కార్యదర్శి సూరజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫరీద్, యూసుఫొద్దీన్, అహ్మద్‌హుస్సేన్, హాజీ, కల్యాణ్, బిక్క, అభిలాష్, శివ, దుర్గేష్, దాసు, స్వామి, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఉపసర్పంచ్

**బషీరాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త :** గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షను విరమించేది లేదని మల్కాన్ గిరి గ్రామస్థులు, యువకులు అన్నారు. కాశింపూర్ అనుబంధ గ్రామం అయినా మల్కాన్ గిరి ఉపసర్పంచ్ నాగే ష్ రిలే నిరాహార దీక్షకు మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ స్థులు మాట్లాడుతూ పాలకులు నిర్లక్ష్యం వహించటంతో తమ గ్రామం ఇంకా అభివృద్దికి నోచుకోలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామాన్ని పంచాయతీగ ప్రకటించాలని కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అల్లాదుర్గం, నవంబర్ 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రైతులు పండించిన వడ్లకు సరైన గిట్టుబాటుధర కల్పించడం జరిగిందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం అల్లాదుర్గం మండలం గడిపెద్దపూర్, ముస్లాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేందుకే ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం కొనుగోలు విషయంలో విఫలం అయినప్పటికి ముఖ్యమంత్రి కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, రైతుబంధు, రైతుబీమా లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధన్యాన్ని విక్రయించుకొని అభివృద్ధి చెందాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కొరకు అహర్నిషలు కృషిచేస్తుందని, సీఎం కెసిఆర్ రైతుబాంధవుడు అని కొనియాడారు. రైతులు పండించిన ధాన్యాం చివరి గింజవరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వడ్ల మద్దతు ధర ఏ గ్రేడు 2060 రూపాయలు, బి గ్రేడు 2040 రూపాయలు ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధన్యాన్ని అమ్మి లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, టెలికమ్ అడ్వైజర్ డి కాశీనాథ్, తెరాస అధ్యక్షులు పి నర్సింలు, సర్పంచ్‌లు అమ్మాయి అమ్మ, రంజిత్, బేతయ్య, సుభాష్, భూలక్ష్మమ్మ, రాజు, ఎంపిటీసీలు ధశరథ్, మంజుల, సాయిబాబా, నాయకులు బలరాంరెడ్డి, సాయిప్రసాద్, ఆలీ హుస్సేన్, ఎంపిడివో విజయభాస్కర్‌రెడ్డి, ఐకెపి ఏపిఎం నాగరాజు, ఏఈవో విఠల్‌రావు, ఐకెపి సిసి అబేద్, దుర్గారెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


గడిపెద్దపూర్‌లో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

# మెదక్‌లో పిచ్చి కుక్కల స్వైరవిహారం

### -ఒకే రోజు 16 మందిని కరిచిన కుక్కలు.. ఆరుగురిని హైదరాబాద్‌కు తరలింపు

### -5వ వార్డు సభ్యులు, టీపీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు

**మెదక్, నవంబర్ 8 ప్రభాతవార్త:** 5, 6,7వ వార్డుల్లో విపరీతం గా పెరగిన కుక్కల బెడదతో సోమవారం సాయంత్రం 16 మందిని పిచ్చి కుక్కలు కరవడంతో భయభ్రాంతులకు గురై రోడ్లపై తిరగడానికి కాలనీ వాసులు భయపడుతున్నారని 5వ వార్డు సభ్యులు, టీపీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 50 లక్షలతో మూగజీవాల పరిరక్షణ కోసం ఏబీసీ యానిమల్ బర్త్ సెంటర్‌ను మంజూరు చేసి సంవత్సరం గడుస్తున్నా స్థల సేకరణ చేయడంలో కొంతకాలం, దుబ్బతోటలో స్థల సేకరణ చేసి ఆరు నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు నత్త నడకన నడవడం మూలంగా అనిమల్ కేర్ సెంటర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి మున్సిపాలిటీలో ఉన్నటువంటి కుక్కలను ఏబీసీకి తరలించారు. మెదక్ పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని, త్వరితగతిన అనిమల్ బర్త్ సెంటర్‌ను పూర్తి చేసే విధంగా మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనిమల్ బర్త్ సెంటర్ నిర్మాణంపై బుధవారం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లను కలవనున్నట్లు ఆయన తెలిపారు.

## బోరుబావి పనులు ప్రారంభం

**మెదక్, నవంబరు 8,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల పరిధి సూరాం గ్రామంలో పిట్ల, కర్ణం బస్తీలకు నీట ఎద్దడి తీర్చడానికి సిద్దిపేట చెందని జిబిఎం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సిల్వాన్ మంగళవారం బోరు పనులను ప్రారంబించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరజ,సత్యానందం, పాల్, ఎంపీటీసీ చిలుక అనురాధ, నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, మిజయ, లక్ష్మీపతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయ నిధి

### ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**మెదక్, నవంబర్ 8 ప్రభాతవార్త:** పేదలకు ఆరోగ్య సంజీవనిగా సీఎం సహాయనిధి ఆదుకుంటుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ పట్టణం, మెదక్, హవేళిఘనపూర్ మండలాలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.21,00,500 విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సరైన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక చేయూత అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బీమరి కిషోర్, నర్వ లక్ష్మీ నారాయణ గౌడ్, జయరాజు, ఆర్‌కె. శ్రీనివాస్, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సీఎహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు రాగి అశోక్, సాయిరాం, అరవింద్‌గౌడ్, సుమన్, మధు, సంగ శ్రీకాంత్, చంద్రశేఖర్, ఉమర్, సాంబశివరావు, ఆంజనేయులు, సున్నం నరేష్, రమేష్, గట్టయ్య, సర్పంచులు శ్రీహరి, సిద్ధాగౌడ్, ప్రభాకర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**శివ్వంపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కోల మల్లేష్ భార్య జయమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి వెంటనే మంగళవారం ఉదయం వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు అందజేశారు. నిరుపేద కుటుంబానికి తాము అండగా ఉంటూ ప్రభుత్వం నుండి తప్పకుండా ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. తన వంతు సహకారం రైతులందరికీ అందిస్తానని వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కుల్ల సత్యం, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భూమలింగం, పెద్ద నాగరాజు, చెల్లి ప్రవీణ్ కుమార్, కె. నాగరాజు, ఆకుల నర్సింలు, దుర్గారెడ్డి, బాలేష్, కరుణాకర్, నవీన్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వ్యకాస జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**వెల్దుర్తి, నవంబర్8 ప్రభాతవార్త:** ఈ నెల 10న మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జరుగనున్నాయని, ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీను పిలుపునిచ్చారు. మంగళవారం వెల్దుర్తిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో జిల్లాలోని సమస్యలు భూమి, డబుల్ బెడ్‌రూంలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితర సమస్యలపై చర్చించడం జరుగుతుందని, పోరాటం కోసం ప్రణాళికలు తరయారు చేసుకొని విడతల వారిగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నర్సింలు, రమేష్, పోచయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**పాపన్నపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మొదల్లకుంట తండా శివారులో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... అమీర్య తండా పంచాయతీ పరిధిలోని సోంప్ల తండాకు చెందిన మోహన్(27) హైదరాబాద్‌లో భవన నిర్మాణ కార్మికుడిగా పనులు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. స్వగ్రామమైన సోంప్ల తండాకు వచ్చిన మోహన్ మంగళవారం పని నిమిత్తం పాపన్నపేటకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో మొదల్లకుంట తండా వద్ద పాపన్నపేట వైపు వెళుతున్న వరి ధాన్యం లారీని ఓవర్ టేక్‌చేసే క్రమంలో లారీకి సైడ్ అద్దం లేకపోవడంతో ముళ్లపొదలను తప్పించే క్రమంలో కుడి వైపుకు తిప్పగా లారీని ఓవర్ టేక్ చేస్తున్న ద్విచక్రవాహన చోదకుడు మోహన్ లారీ టైర్ల కిందకు వచ్చాడు. ప్రమాదంలో మోహన్ అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతుని భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతుడికి భార్య స్వరూపతో పాటు ఇరువురు కుమారులు నిరంజన్, వివేక్‌లు ఉన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** చోరీలకు పాల్పడ్డ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఇటీవల నర్సాపూర్ పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో వరస దొంగతనాలు జరిగిన వాటిలో గతంలో ఇద్దరి నేరస్తులను పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.మరో నేరస్తుడైన వికాస్ ఉపాధ్యాయను అరెస్ట్ చేశామని చెప్పారు. ప్రస్తుతం అరెస్టయిన నిందితుడు వికాస్ ఉపాధ్యాయ కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందినవాడన్నారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరిలించామని తెలిపారు. అంతేగాక నర్సాపూర్‌లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ గంగరాజు కోరారు. ఈ సమయంలో ఎస్ఐ గంగరాజుతో పాటు పోలీసులు పోచయ్య తదితరులున్నారు.


నిందితుడి వివరాలు తెలుపుతున్న ఎస్ఐ గంగరాజు